ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దినపత్రిక



**విలేకరులు కావలెను**
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ బుధవారం 15-04-2026 సంపుటి : 1 సంచిక :298 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## వచ్చే ఏడాది హరిద్వార్‌లో కుంభమేళా



వచ్చే ఏడాది ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్‌లో కుంభమేళా నిర్వహించనున్నట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. కుంభమేళా నిర్వహణకు వీలుగా 'దేవ్‌భూమి'ని శుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

ఆడబిడ్డలు హక్కుల కోసం వేచి చూడాల్సిన పని లేదు: మోదీ

## బిహార్ నూతన సీఎంగా సమ్రాట్ చౌధరీ

### నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు.



పట్నా: బిహార్‌లో భాజపా శాసనసభాపక్ష నేతగా సమ్రాట్ చౌధరీ ఎంపికయ్యారు. అంతకుముందు సీఎం పదవికి నీతీశ్‌కుమార్ రాజీనామా చేశారు. 1990లో ఆర్జేడీలో తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన ఆయన.. అనంతరం జేడీయూలో చేరారు. కొన్నేళ్ల క్రితం భాజపాలో చేరారు. బిహార్ ముఖ్యమంత్రి పదవి చేపట్టిన మొదటి భాజపా నేతగా ఆయన నిలువనున్నారు. 2017లో భాజపాలో చేరిన సమ్రాట్.. క్రమంగా ఎదుగుతూ వచ్చారు. బిహార్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్న ఈయన కుష్వాహా వర్గానికి చెందిన నేత. రాష్ట్రంలో యాదవుల తర్వాత వీరి ప్రాబల్యం అధికంగా ఉంటుంది.

## వైకాపా ఉన్మాదం.. ఉగ్రవాదం కంటే ప్రమాదకరంగా మారింది



*జగన్ ఏం చెబితే అది చేస్తాం.. ఆత్మాహుతి దళంగా పనిచేస్తామంటున్నవారు నాయకులా..? లేక ఉగ్రవాదులా? అని మంత్రి పార్థసారథి మండిపడ్డారు. రాష్ట్ర వినాశనం కోరుకుంటున్న వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు.*

## అగ్ని ప్రమాదాలను నివారించడం అందరి బాధ్యత

నేటి నుంచి విజయవాడలో అగ్నిమాపక శాఖ వారోత్సవాలు ప్రారంభమయ్యాయి.






# లక్షలాది మందిని క్వాంటం నిపుణులుగా తీర్చిదిద్దుతాం




అమరావతిలోని ఎస్ఆర్ఎం వర్సిటీ, గన్నవరం మేధాటవర్స్‌లో ఏర్పాటు చేసిన క్వాంటం టెస్ట్‌బెడ్స్‌ను ఎస్ఆర్ఎం వర్సిటీ నుంచి ఆయన ప్రారంభించారు. 1ఎస్, 1క్యూ క్వాంటం టెస్ట్‌బెడ్స్‌ను సీఎం జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిసెంబరు నుంచి అమరావతిలో క్వాంటం వ్యాలీ కూడా ప్రారంభమవుతుందని తెలిపారు. వన్ ఫ్యామిలీ వన్ ఆంత్రప్రెన్యూర్‌తో పాటు ప్రతీ వెయ్యి మందికి ఒక స్టార్టప్‌ను తీసుకురావాలని ఆలోచన చేస్తున్నట్లు వెల్లడించారు. ఆర్టీఐహెచ్ ద్వారా స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను ప్రోత్సహిస్తున్నామని చంద్రబాబు వివరించారు.

రాష్ట్రంలోని 45 లక్షల మందిని ఏఐ, క్వాంటం, సైబర్ డేటా సెక్యూరిటీలో నిపుణులుగా మారుస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. సాంకేతికతను అనుసరించడమే కాకుండా దానిని ఆవిష్కరించే స్థాయికి ఏపీ ఎదిగేలా ప్రోత్సహిస్తున్నామని వెల్లడించారు. ప్రతి పౌరుడికి ఏఐ లాంటి సాంకేతికతను అందుబాటులోకి తీసుకు రావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.

## గోద్రేజ్ ఇండస్ట్రీస్ గ్రూపు ఛైర్‌పర్సన్‌గా పిరోజ్‌షా



గోద్రేజ్ ఇండస్ట్రీస్ గ్రూపు (జీఐజీ) సారథ్య బాధ్యతల్లో మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఆగస్టు 14 నుంచి గ్రూపు ఛైర్‌పర్సన్ బాధ్యతలను పిరోజ్‌షా గోద్రేజ్ స్వీకరించనున్నారు.

## ఇప్పుడే ఏం పెరిగింది.. రానున్న రోజుల్లో ఇంకా చూస్తారు




పశ్చిమాసియా ఉద్రిక్తతలతో ప్రపంచం ఇంధన సంక్షోభంలో చిక్కుకుపోయింది దాంతో రానున్న వారాల్లో చమురు ధరలు గరిష్ఠ స్థాయికి చేరే అవకాశం ఉందని అమెరికా ఇంధన శాఖ మంత్రి క్రిస్‌రైట్ హెచ్చరించారు. హర్మూజ్‌లో నౌకల రాకపోకలు మొదలైనా..

## కేంద్ర నిబంధనలు పాటిస్తే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తారా?

సమాన అవకాశాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడపవచ్చని అంబేద్కర్ మార్గదర్శనం చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. లోయర్ ట్యాంక్‌బండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి సీఎం నివాళులర్పించారు. అనంతరం ప్రసంగించారు. "గాంధీ, అంబేద్కర్ దేశానికి రెండు కళ్ల లాంటివారు. రక్తం చిందకుండా యుద్ధం గెలవచ్చని గాంధీ నిరూపించారు. బలమైన దేశంగా భారత్ ఎదగడానికి అంబేద్కర్ కృషి చేశారు.




## కాంగ్రెస్ పార్టీయే తెలుగు ప్రజలను బంట్రోతులుగా చూసింది




జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేస్తే దక్షిణాదికి నష్టమని ఇన్ని రోజులు అన్నారని, జనాభా ప్రాతిపదికన కాకుండా ప్రతి రాష్ట్రంలో 50 శాతం సీట్లు పెంచుతుంటే.. ఇప్పుడు కూడా వితండవాదం చేస్తున్నారని మండిపడ్డారు.

## జువ్వలదిన్నె షిప్ యార్డ్‌పై వైకాపా నీచ రాజకీయం

### జువ్వలదిన్నె షిప్ యార్డ్‌పై వైకాపా నీచ రాజకీయం చేస్తోందని మంత్రి అనగాని సత్యప్రసాద్ ధ్వజమెత్తారు.



అమరావతి: దేశంలోనే తొలి అటానమస్ మారిటైం షిప్ యార్డ్‌గా జువ్వలదిన్నె అభివృద్ధి చెందబోతోందని వెల్లడించారు. ఈ ప్రాజెక్టు ఏర్పాటుతో షిప్ బిల్డింగ్, అటానమస్ సిస్టమ్స్ డెవలప్‌మెంట్, మెరైన్ ఇంజినీరింగ్, పరిశోధన, అభివృద్ధి రంగాల్లో యువతకు ఉద్యోగాలు లభిస్తాయన్నారు.

# భీమవరం ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో ఏప్రిల్ 15న ఎంఎస్ఎంఈ పార్క్ పాలసీ అవగాహన సమావేశం

**- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**గాయత్రి వార్తలు**
జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఎంఎస్ఎంఈ ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్ పాలసీపై అవగాహన కార్యక్రమం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో బుధవారం ఉదయం 10.00 గంటలకు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఈ సమావేశానికి భీమవరం శాసనసభ్యులు మరియు ఏపీపీఎసి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, తదితరులు పాల్గొని పారిశ్రామికవేత్తలు, భూస్వాములు, రైతులతో ముఖాముఖి చర్చించనున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎంఎస్ఎంఈ ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్ పాలసీ ముఖ్యాంశాలను అధికారులు వివరించనున్నారు. ముఖ్యంగా ప్రైవేట్ భూముల్లో ఇండస్ట్రియల్ పార్కుల స్థాపనకు ప్రోత్సాహకాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఆర్థిక సహాయం, విద్యుత్, నీరు, రహదారి వంటి సౌకర్యాల కల్పనలో ప్రభుత్వ మద్దతు, చిన్న, సూక్ష్మ పారిశ్రామిక యూనిట్లకు ప్లాట్ల కేటాయింపు, ఉపాధి అవకాశాల సృష్టి మరియు స్థానిక అభివృద్ధికి ప్రాధాన్యం, అలాగే, పార్క్ అభివృద్ధిదారులకు సబ్సిడీలు, అనుమతుల సులభీకరణ, సింగిల్ విండో క్లియరెన్స్ వంటి అంశాలపై వివరాలు అందించనున్నారు. ఈ సమావేశానికి భూస్వాములు, రైతులు, ప్రస్తుత పారిశ్రామికవేత్తలు, ఎంఎస్ఎంఈ రంగంలో ఆసక్తి ఉన్న వారు పెద్ద ఎత్తున హాజరై పాలసీ ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# విభిన్న ప్రతిభావంతుల కోసం 29 బ్యాక్‌లాగ్ ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల

**భీమవరం ఏప్రిల్. 14.గాయత్రి వార్తలు**



ఉమ్మడి పశ్చిమ గోదా వరి జిల్లా పరిధిలో 2025--26 సంవత్సరానికి సంబంధించిన విభిన్న ప్రతిభావంతుల కోసం ప్రత్యేకంగా రిజర్వ్ చేయబడిన 29 బ్యాక్‌లాగ్ ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయబడినట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న అంధులు, బధిరులు, శారీరక వైకల్యం కలిగిన వారు, ఆటిజం, మేధో వైకల్యం, నిర్దిష్ట అభ్యాస వైకల్యం, మానసిక అనారోగ్యం మరియు బహుళ వైకల్యాలు గల అభ్యర్థుల కోసం ఈ 29 పోస్టులు రిజర్వ్ చేయబడ్డాయని తెలిపారు. ఈ నోటిఫికేషన్ పూర్తిగా విభిన్న ప్రతిభావంతులకే పరిమితమని స్పష్టం చేశారు. అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈనెల ఏప్రిల్ 21 లోపు సాయంత్రం 5.00 గంటల లోపు సమర్పించాలని సూచించారు. 01.07.2026 నాటికి అభ్యర్థుల కనీస వయస్సు 18 సంవత్సరాలు ఉండాలని, గరిష్ట వయస్సు 52 సంవత్సరాలు (42 ం 10 సంవత్సరాల సడలింపు) కు మించకూడదన్నారు. సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్నట్లుగా జిల్లా కలెక్టరేట్‌లో 42 పోస్టులు ఎటువంటి వయోపరిమితి, విద్యార్హత లేకుండా భర్తీ చేస్తారనే వార్తలు పూర్తిగా అవాస్తవమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇటువంటి అసత్య ప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దరఖాస్తు ప్రక్రియ, అర్హతలు మరియు ఇతర వివరాలకు అధికారిక వెబ్‌సైట్‌లోని విభాగంలో 2025-26"ను పరిశీలించవచ్చని తెలిపారు. అదనపు సమాచారం కోసం సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాలు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, కలెక్టరేట్ ప్రాంగణం, ఏలూరు కార్యాలయాన్ని కార్యాలయ పని దినాల్లో టోల్ ఫ్రీ ఫోన్ నెంబర్: 08812-234146 నందు సంప్రదించాలని తెలిపారు.

# సమానత్వంతో కూడిన అభివృద్ధి చెందిన భారత దేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి







**- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**గాయత్రి వార్తలు**
భీమవరం కలెక్టరేట్ పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరం నందు మంగళవారం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. జిల్లా కలెక్టర్ తో పాటు నివాళులర్పించిన వారిలో డి.ఆర్.ఓ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఎన్ వి అరుణ్ కుమారి, తదితర జిల్లా అధికారులు ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ అంటరానితనం, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడి అణగారిన వర్గాల హక్కుల కోసం కృషి చేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని కొనియాడారు. సంఘటితంగా ఉండటం ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని అన్నారు. డాక్టర్ అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు అసమానతలను తొలగించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహిళా సాధికారత, విద్యాభివృద్ధి, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషిని స్మరించుకుంటున్నామని తెలిపారు. ఉన్నత విద్య ద్వారానే వ్యక్తిగతంగా మరియు సామాజికంగా అభివృద్ధి సాధ్యమవుతుందని, విశ్లేషణాత్మక విద్యతో వ్యక్తి చైతన్యం పెంపొందుతుందని తెలిపారు. విద్యను అధిరోహించిన వారు సమాజానికి ఉపయోగపడేలా మారాలని సూచించారు. విద్య, ఐక్యత, క్రమశిక్షణ ద్వారానే సమానత్వం సాధ్యమని, కులరహిత సమాజ నిర్మాణం కోసం అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని సూచించారు. స్వతంత్ర భారత రాజ్యాంగ రూపకల్పన ద్వారా దేశ పౌరులందరికీ స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం కల్పించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని అన్నారు."విద్య-ఐక్యత-క్రమశిక్షణ" అనే నినాదం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని, విద్య ద్వారానే మన హక్కులను సాధించుకోవచ్చని పేర్కొన్నారు.పాశ్చాత్య దేశాలు సైతం అంబేద్కర్ జయంతిని "డాక్టర్ అంబేద్కర్ డే ఆఫ్ ఈక్వాలిటీ"గా గుర్తించడం ఆయన గొప్పతనానికి నిదర్శనమని తెలిపారు. సామాజిక స్వేచ్ఛ లేకుండా చట్టపరమైన స్వేచ్ఛలకు ప్రాధాన్యత ఉండదని స్పష్టం చేశారు. అంబేద్కర్ దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహా యోధుడని, దేశంలోని అన్ని వర్గాలకు సమాన న్యాయం జరిగేలా రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడని కొనియాడారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను స్తుతిస్తూ పాటల గీతాలాపన ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి.కార్యక్రమానికి ముందుగా భీమవరం పట్టణంలోని అంబేద్కర్ చౌక్ మరియు జిల్లా కలెక్టరేట్ ఆవరణలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాలకు జిల్లా కలెక్టర్ మరియు ఇతర అధికారులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ బి. శివన్నారాయణ రెడ్డి, ఆర్డిఓ కే ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఎన్ వి అరుణ కుమారి, డ్వామా పిడి డా.కెసిహెచ్ అప్పారావు, డిఆర్డిఏ పిడి ఎం ఎస్ ఎస్ వేణుగోపాల్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, బీసీ సంక్షేమ అధికారి ఏవి సూరిబాబు, జిల్లా విద్యా శాఖ అధికారి ఇ.నారాయణ, జిల్లా చేనేత జౌళి శాఖ అధికారి అప్పారావు, ఎల్ డి ఎం ఏ.నాగేంద్ర ప్రసాద్, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి. పిచ్చయ్య, ఐ సి డి ఎస్ పిడి డి.శ్రీలక్ష్మి, డివిఎంసి సభ్యులు, దళిత సంఘ నాయకులు, విద్యార్థులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రతే లక్ష్యం: ఇబ్రహీంపట్నంలో పోలీసుల భారీ అవగాహన కార్యక్రమం





**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 14: గాయత్రి వార్తలు**
ఎన్టీఆర్ జిల్లా పోలీస్ శాఖ ఆదేశాల మేరకు, ట్రాఫిక్ డీసీపీ షరీనా బేగం సూచనలతో ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ వద్ద మంగళవారం సాయంత్రం భారీ రహదారి భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏసీపీ దుర్గారావు పర్యవేక్షణలో, ఇబ్రహీంపట్నం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ూూ. సుబ్రహ్మణ్యం, ట్రాఫిక్ విభాగం కృష్ణతో కలిసి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ప్రాణ నష్టం నివారణే ధ్యేయం: ఏసీపీ దుర్గారావు ఈ సందర్భంగా ఏసీపీ దుర్గారావు మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎటువంటి ప్రాణ నష్టం జరగకూడదన్నదే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. అన్ని రహదారుల నలుమూలల భద్రతా చర్యలను కట్టుదిట్టం చేస్తున్నామని, వాహనదారులు నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని కోరారు. ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు.ముమ్మరంగా తనిఖీలు మరియు అవగాహన సీఐ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, ఇబ్రహీంపట్నం పరిధిలోని ప్రధాన జంక్షన్లలో నిరంతరం నిఘా ఉంచుతున్నామని తెలిపారు. మంగళవారం సాయంత్రం నిర్వహించిన ఈ కార్యక్రమంలో వాహనదారులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు.

**ముఖ్య అంశాలు:**
పర్యవేక్షణ: ఏసీపీ దుర్గారావు. నేతృత్వం: సీఐ ూూ. సుబ్రహ్మణ్యం. పాల్గొన్నవారు: లా అండ్ ఆర్డర్ ఎస్సై రవివర్మ, ట్రాఫిక్ సిబ్బంది మరియు ఇతర పోలీస్ అధికారులు.రహదారి నిబంధనలు అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అదే సమయంలో ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు వెల్లడించారు.

# 1కోటి 58 లక్షల రూపాయల కార్పొరేషన్ సబ్సిడీతో కూడిన ఉన్నతి, వడ్డీ లేని రుణాల పంపిణీ.

**- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.**



**గాయత్రి వార్తలు**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వేడుకల అనంతరం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో మంగళవారం ఏపీ షెడ్యూల్ క్యాస్ట్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ వారు కేంద్ర ప్రభుత్వ పథకం ""పీఎం ఏజే ఏ వై " పథకాన్ని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సర్ఫ్ ) సమన్వయంతో లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.

135 మంది ఎస్సీ ఎస్ హెచ్ జి లబ్ధిదారులకు 1కోటి 58 లక్షల రూపాయల కార్పొరేషన్ సబ్సిడీతో కూడిన ఉన్నతి, వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయడం జరిగింది. వీటిలో ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ 67 లక్షల 50 వేల రూపాయలు, సర్ఫ్ ఉన్నతి లోన్ 74 లక్షల 70 వేల రూపాయలు, లబ్ధిదారుల వాటాగా 15 లక్షల 80 వేల రూపాయలు అందజేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు సందర్భంగా సెర్ఫ్ ఉన్నతి పిఎం అజయ్ ఏపీ ఎస్ సి సి ఎఫ్ సి లిమిటెడ్ వారు 130 మంది ఎస్సీ ఎస్ హెచ్ జి లబ్ధిదారులకు కార్పొరేషన్ సబ్సిడీతో కూడిన ఉన్నతి వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ప్రధానమంత్రి అనుసూచిత జాతి అభ్యుదయ యోజన పథకం( పీఎం-అజయ్) షెడ్యూల్డ్ కులాల (రాజ) సామాజిక-ఆర్థిక అభివృద్ధి కోసం భారత ప్రభుత్వం చేపట్టిన బృహత్తర కార్యక్రమం అని ఆమె అన్నారు.ఆదర్శ గ్రామాలను అభివృద్ధి చేయడం, యువతకు స్వయం ఉపాధి కోసం వ్యాపార రుణాలు, గ్రాంట్లు అందించడం ద్వారా పేదరికాన్ని తగ్గించడం లక్ష్యమని ఆమె అన్నారు. షెడ్యూల్డ్ కులాల జనాభా ఎక్కువగా ఉన్న గ్రామాలను (40% కంటే ఎక్కువ) 'ఆదర్శ గ్రామ'లుగా మార్చడం ప్రధాన ధ్యేయంఅన్నారు. స్వయం ఉపాధి కల్పనలో భాగంగా వ్యాపారాన్ని ప్రారంభించడానికి ప్రాజెక్ట్ వ్యయంలో 50% లేదా గరిష్టంగా ?50,000 వరకు గ్రాంట్ (సబ్సిడీ) లభిస్తుందని, కొన్ని ప్రాంతాలలో వడ్డీ లేని రుణాలతో పాటు సబ్సిడీని కూడా ఈ పథకం కింద అమలు చేయటం జరుగుతుందన్నారు. లబ్ధిదారులు షెడ్యూల్డ్ కులం (రాజ) వర్గానికి చెందిన వారై ఉండాలి.గ్రామంలో 40% కంటే ఎక్కువ రాజ జనాభా ఉండాలి. వార్షికాదాయం రూ.2.5 లక్షల లోపు ఉండాలి (వ్యాపార గ్రాంట్ కోసం).అర్హులైన వారు గ్రామ పంచాయతీ లేదా మండల మహిళా సమాఖ్య (డ్వాక్రా) కార్యాలయాలను సంప్రదించి, ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు అని అన్నారు. ఈ పథకం ముఖ్యంగా ఎస్సీ సామాజిక వర్గాల యువత, మహిళల స్వయంసమృద్ధికి, ఉపాధి అవకాశాలను పెంచడానికి దోహదపడుతుందన్నారు. పథకం షెడ్యూల్డ్ కులాల (రాజ) సామాజిక-ఆర్థిక అభివృద్ధి కోసం భారత ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం అన్నారు. ఎస్.సి వర్గానికి చెందిన అభ్యర్థులు వారై ఉండాలి.గ్రామంలో 40% కంటే ఎక్కువ రాజ జనాభా ఉండాలి.వార్షికాదాయం 2.5 లక్షల లోపు ఉండాలి (వ్యాపార గ్రాంట్ కోసం).అర్హులైన వారు గ్రామ పంచాయతీ లేదా మండల మహిళా సమాఖ్య (డ్వాక్రా) కార్యాలయాలను సంప్రదించి, ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు అని అన్నారు. కార్యక్రమంలో డిఆర్ఓ బి.శివన్నారాయణ, భీమవరం ఆర్డీవో ప్రవీణ్ కుమార్ రెడ్డి, డిఆర్ డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎంఎస్ఎస్ వేణుగోపాల్, డ్వామా పిడి డాక్టర్ సిహెచ్ అప్పారావు, పి యం ఏ జె ఏ వై పిడి టి.మురళి, గృహ నిర్మాణ శాఖ పిడి, డీఇఓ, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి, బీసీ వెల్ఫేర్ అధికారి, డ్వాక్రా మహిళలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# బాబా సాహెబ్ అంబేద్కర్ కు ఘనంగా నివాళులు

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్





భారత రాజ్యాంగ నిర్మాత, సంఘ సంస్కర్త, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఏలూరు జిల్లా కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో టిడిపి,జనసేన నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు.అంటరానితనంతో కులవివక్షకు గురై కూడా ఉన్నత విద్యను అభ్యసించి దేశం గర్వించే అత్యున్నత స్థాయికి ఎదిగిన అంబేద్కర్ ఆదర్శప్రాయులని కొనియాడారు.ప్రపంచంలో బలమైన ప్రజాస్వామ్య దేశంగా మన దేశం నిలుస్తోంది అంటే దానికి కారణం అంబేద్కర్ మనకు ఇచ్చిన రాజ్యాంగమేనని ప్రశంసించారు. సమాన అవకాశాలు, హక్కులు అందించి, ప్రతి పౌరుడికి రాజ్యాంగ రక్షణ కల్పించారు. అంబేద్కర్ ఆశయ సాధనే మన లక్ష్యం కావాలి. ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తూ, బాధ్యత కలిగిన పౌరుడిగా ఉండడమే ఆ మహనీయునికి మనం ఇచ్చే ఘన నివాళి అని కూటమి నాయకులు పేర్కొన్నారు.ఈ వేడుకల్లో టిడిపి మండల అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరరావు, ఉపసర్పంచ్ పిచ్చుక రాజు,జనసేన మండల అధ్యక్షులు ములిశెట్టి యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## వింజరంలో చలివేంద్రం ఏర్పాటు

- అంబేద్కర్ జయంతి సందర్భంగా తాగునీటి సౌకర్యం



గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్
ఏలూరు జిల్లా కుక్కునూరు మండలం వింజరం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా టిడిపి నాయకులు కరేటి అప్పారావు,నకిరకంటి భాస్కరరావు తాగునీటిని ఆశావర్కర్ల కు అందించారు.రాజ్యాంగనిర్మాత బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు నాయకులు తెలిపారు.

## చీడపీడల నివారణ చర్యలు వెంటనే తీసుకోవాలి

- రాష్ట్ర ఉద్యాన పంటల సలహాదారు డా.పి.కాళిదాసు



గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్
కోకో, కొబ్బరి పంటలలో చీడపీడలను గుర్తించి వెంటనే నివారణ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉద్యాన పంటల సలహాదారు డా. పి . కాళిదాస్ రైతులకు సూచించారు. పెదవేగి మండలం తాళ్ల గోకవరం గ్రామంలోని వుండ్రు అంబేద్కర్ కొబ్బరి, కోకో పంట తోటలను మైక్రో ఇరిగేషన్ జిల్లా అధికారి, ఎస్. రామ్మోహన్, జిల్లా ఉద్యాన అధికారి కె. షాజానాయక్, అభ్యుదయ రైతు ఇంజనీర్ ప్రసాద్ లతో కలిసి డా. కాళిదాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా కోకో పంట లో బోరాన్ లోపమ్, ఫైటాఫ్తొర తెగులు, మరియు మీలిబగ్ చీడ పీడల లక్షణాలను గుర్తించారు. ఈ సందర్భంగా డా. కాళిదాస్ మాట్లాడుతూ బోరాన్ లోపానికి-బోరాన్ (14.5%)-50 గ్రాములు/మొక్కకు వేయాలని, అదేవిధంగా ఫైటోఫ్తొర తెగులు నివారణకు కాఫర్ హైడ్రాక్సైడ్ (కోసిడ్)ఒక ఎకరానికి- 500గ్రాములు 200 లీటర్ల నీటికి కలిపి కోకో చెట్ల పాదుఅంతా తడిచచేటట్లుగా పోయాలని, .మీలిబగ్ తెగులు నివారణకు సూపర్ డి- ౹ాబజూవతీ ణ- 2.5-3మి.లీ, లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. చీడపీడల నివారణ చర్యలపై రైతులకు అవగాహన కలిగించాలని అధికారులను డా. కాళిదాస్ ఆదేశించారు.

# సామాజిక న్యాయానికి ప్రతీక అంబేద్కర్




- నెమళ్లూరు బుజ్జి

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 14,గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరిగింది.రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్లూరు బుజ్జి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బుజ్జి మాట్లాడుతూ, రాజ్యాంగం ద్వారా దేశానికి సమాన హక్కులు అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. అణగారిన వర్గాల అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు.

## అమ్మ ప్రేమకు అంతులేదు... ఆశ్రమ సేవలకు 25 ఏళ్ల గౌరవం



తొట్టంబేడు, ఏప్రిల్ 14,గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్
శివనాథపురంలో ఉన్న "అమ్మ ఆశ్రమం" 25వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డా. ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.అమ్మ ప్రేమ అనేది సృష్టిలో అత్యంత గొప్పదని, దానికి సమానమైనది మరొకటి లేదని ఆయన అన్నారు. గత 25 సంవత్సరాలుగా ఆశ్రమం నిర్వహిస్తున్న సేవలు సమాజానికి ఆదర్శమని కొనియాడారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకురాలు భూలక్ష్మి మేడంను సత్కరించి అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో రత్నం రెడ్డి, శివారెడ్డి, లక్ష్మీపతి రెడ్డి, కంట ఉదయ్ కుమార్, భరత్ కుమార్ రెడ్డి, మునికృష్ణారెడ్డి, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలలో..



డా.చంద్రప్ప.తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు.బీజేపీ
భారతీయ జనతా పార్టీ శ్రీకాళహస్తి పట్టణం శ్రీరామ్ నగర్ 109వ పోలింగ్ బూత్ నందు డా.చంద్రప్ప ఆధ్వర్యంలో డా. బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకురాలు కంద్రిగ ఉమా, మరియు పోలింగ్ బూత్ సభ్యులతో కలిసి డా.బి.ఆర్. అంబేద్కర్ గారికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగావార్డు లోని పిల్లలు, పెద్దలందరికీ స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా చంద్రప్ప మాట్లాడుతూ అంబేద్కర్ గారి ఆశయాలను సాధించాలని ఆయన పిలుపునిచ్చారు.

# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొన్న పోచారం..



గాయత్రి వార్తలు
భారతరత్న, భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా బాన్సువాడ పట్టణంలోని బస్టాండు ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మన్ కాసుల బాలరాజు పాల్గొన్న బాన్సువాడ డీఎస్పీ, పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు, అంబేద్కర్ సంఘం నాయకులు, ఇతర ప్రముఖులు ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ.స్వాతంత్రం అనతరం పరిపాలన సౌలభ్యం కోసం భారతదేశానికి దిక్సూచి వంటి రాజ్యాంగాన్ని రచించిన రాజ్యాంగ రూపశిల్పి అంబేద్కర్ కోట్ల జనాభాతో, విభిన్న జాతులు, మతాలు, సంస్కృతులతో కూడిన భారతదేశంలో నేడు పరిపాలన ప్రజాస్వామ్య బద్ధంగా కొనసాగుతూ, అన్ని వ్యవస్థలు సక్రమంగా పనిచేస్తున్నాయంటే అది రాజ్యాంగ స్ఫూర్తి అని అన్నారు.ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమానత్వ భారత నిర్మాణానికి బాటలు వేద్దాం అని తెలిపారు.

## ఆరోగ్యమే - మహా భాగ్యం సర్పంచ్ ధర్మ తేజ..

గాయత్రి వార్తలు



కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రం లో మంగళవారం నాడు డా: బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి నీ ఘనం గా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా బహుజన ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శ్రీకృతి హాస్పిటల్ బాన్సువాడ సహకారంతో ఉచిత ఆరోగ్య శిబిరం ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ధర్మ తేజ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా పరిషత్ పాఠశాలలో ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ధర్మ తేజ మాట్లాడుతూ. శ్రీకృతి హాస్పిటల్ బాన్సువాడ సహకారంతో ఉచిత ఆరోగ్య శిబిరం ముఖ్య ఉద్దేశం ప్రజలకు తెలుపుతూ ఆరోగ్యమే మహా భాగ్యం అని సూచించారు.ఈ కార్యక్రమం లో భాగంగా గ్రామ సర్పంచ్ అరిగే ధర్మ తేజ ను డా.మన్నే సాయిలు ఢ డా:సౌజన్య బహుజన ఉద్యోగులు శాలువ తో ఘనంగా సత్కరించి మెమెంటో అందచేశారు.ఈ కార్యక్రమం లో బహుజన ఉద్యోగులు ఖలీల్ అహ్మద్ క్యాకయ్య రాచయ్య పీరయ్య దండు సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగా నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

- అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన బాలుడు గైని రన్వీర్..

గాయత్రి వార్తలు



కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల భూంపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి అంబేద్కర్ సంఘాల నాయకులు వివిధ పార్టీల నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాలుడు గైని రన్వీర్ మాట్లాడుతూ. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఆయన జీవిత చరిత్ర సమసమానత్వం కోసం మనకు కల్పించిన హక్కుల పట్ల వివరించడం జరిగింది. రాజ్యాంగ హక్కులను కాపాడుకుందామని యువకులు ఉన్నత స్థాయి విద్య ద్వారానే సమ సమానత్వం సాధ్యమవుతుందని ఆర్థికంగా అభివృద్ధి అయ్యే అవకాశం ఉందని విపులంగా వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు మరియు అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని రచించిన ప్రపంచ మేధావి డా.బి.ఆర్. అంబేద్కర్

**– సమాజంలో కుల వివక్షను పారద్రోలేందుకు కృషిచేశారు...అంబేద్కర్ జీవితం ప్రతీ ఒక్కరికీ ఆదర్శనీయం**

**– డా.బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ, జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్

ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామిక దేశమైన భారతదేశానికి దిక్సూచి వంటి భారత రాజ్యాంగాన్ని రచించిన డా. బి. ఆర్. అంబేద్కర్ ప్రపంచ మేధావి అని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల సందర్భంగా స్థానిక కలెక్టరేట్లో మంగళవారం డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి కలెక్టర్ వెట్రిసెల్వి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ సమాజంలో అంటరానితనం, కుల వివక్షలపై రాజీలేని పోరాటం చేసిన గొప్ప వ్యక్తి భారతరత్న డా. అంబేద్కర్ అని, ఆయన ఆశయాలకు అనుగుణంగా ఆయన చూపిన బాటలో నేటి యువత పయనించాలన్నారు. పేదరిక నిర్మూలన, సామజికాభివృద్ధి విద్య ద్వారానే సాధ్యమని నమ్మిన వ్యక్తి డా. బి.ఆర్ అంబేద్కర్ అని , విద్య విలువను ప్రతీ ఒక్కరికీ తెలియజేసి, విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. న్యాయ కోవిదుడుగా, రాజకీయవేత్తగా, సామాజికవేత్తగా, సంఘ సంస్కర్తగా ఆయన చేసిన సేవలు అమోఘమన్నారు. అనంతరం డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ , జేసీ అభిషేక్ గౌడ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జేసీ అభిషేక్ గౌడ మాట్లాడుతూ దేశంలోని ప్రజలందరూ స్వేచ్ఛ స్వాతంత్ర్యాలతో జీవిస్తున్నారంటే అంబేద్కర్ రాజ్యంగంలో మనందరికీ కల్పించిన హక్కులేనని ఈ సందర్భంగా





గుర్తుచేశారు. విద్య ద్వారా ఉన్నత స్థానానికి చేరుకోవచ్చని అంబేద్కర్ జీవితం ఒక ఉదాహరణనన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతగా రాజ్యాంగాన్ని రచించే అవకాశాన్ని విద్యద్వారా ఆయన దక్కించుకున్నారన్నారు. జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ డా. బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించిన ప్రపంచ మేధావి అని కొనియాడారు. అంబేద్కర్ సమాజంలో ఏ కులానికో, మతానికో చెందినవారు కాదని, అంబేద్కర్ అందరివాడని, ప్రతీ ఒక్కరి స్వేచ్ఛగా జీవించాలన్నది ఆయన అభిమతమన్నారు. మహిళలకు రాజ్యంగంలో ప్రత్యేక హక్కులు కల్పించేందుకు కృషి చేశారన్నారు. కార్యక్రమంలో ఇంచార్జ్ డిఆర్ఓ దేవకీదేవి, ఆర్డీఓ కిషోర్, డిఆర్డిఏ పీడీ విజయలక్ష్మి, సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ విశ్వమోహన్ రెడ్డి, సెట్ వెల్ సీఈఓ ప్రభాకర్, ఎస్సి కార్పొరేషన్ ఈడి ముక్కంటి, ఎస్డిసి భాస్కర్, షెడ్యూల్డ్ కులాల సంఘాల నాయకులు , దేవరకొండ వెంకటేశ్వర్లు, మెండెం సంతోష్, మేతర అజేయ్, పల్లెల చంటి, బయ్యారపు రాజేశ్వరరావు, నేతల రమేష్, పొలిమేర హరికృష్ణ, ప్రభృతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సి కార్పొరేషన్, డిఆర్డిఏ ద్వారా మహిళలకు 13. 64 కోట్ల రూపాయల రుణాలను జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ , జేసీ అభిషేక్ గౌడ లు అందించారు. ఈ వేడుకలో సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ విశ్వమోహన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, వివిధ షెడ్యూల్డ్ కులాల సంఘాల నాయకులు, ప్రభృతులు పాల్గొన్నారు.

# జీలుగుమిల్లిలో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**– ముఖ్యఅతిథిగా పాల్గొన్న పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్

జీలుగుమిల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటాలు, జెండాలతో అలంకరించి వేడుకలను ప్రత్యేకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ ఆశయాలను స్మరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ భారత



దేశానికి అందించిన రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్పదిగా నిలిచిందని తెలిపారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి అపారమని, ప్రతి ఒక్కరూ ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. విద్య, సమానత్వం, సామాజిక న్యాయం వంటి విలువలు ప్రతి ఒక్కరి జీవితంలో ప్రతిఫలించాలన్నారు. యువత అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధికి ముందుండాలని సూచించారు. అలాగే ప్రభుత్వం పేదల సంక్షేమం, విద్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల పెంపు వంటి అంశాలపై కట్టుబడి పనిచేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జీలుగుమిల్లి మండల అధ్యక్షులు పసుపులేటి రాము, పాలోజి దుర్గ ప్రసాద్, నారగాని నరేంద్ర, చామన శేఖర్, అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు దారా మనోజ్ కుమార్,బొంతు వెంకటేశ్వరరావు, బొంతు రామకృష్ణ, యూత్ సభ్యులు చాబత్తుల అరుణ్ కుమార్, మర్రి రాజేష్,గెడ్డం జనార్ధన్,నరసింహ, మాధవ,తలారి సతీష్,సిరిశెట్టి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# సమానత్వ సందేశంతో శ్రీకాళహస్తిలో అంబేద్కర్ జయంతి

**– అంబేద్కర్ ఆశయాలే మార్గదర్శకం: సుధీర్ రెడ్డి**

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 14, గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్

భారత రాజ్యాంగ నిర్మాత, సమానత్వ ప్రదాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ కూడలి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ పాల్గొని కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అందరూ కలిసి రాజ్యాంగ పీఠికను పఠిస్తూ సామాజిక న్యాయం పట్ల తమ నిబద్ధతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, సామాజిక సమానత్వానికి పునాదులు వేసిన అంబేద్కర్ ఆశయాలే తెలుగుదేశం పార్టీకి నిరంతర స్ఫూర్తి అని తెలిపారు. అణగారిన వర్గాలకు విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాల్లో ప్రాధాన్యత కల్పిస్తూ అంబేద్కర్ విజన్‌ను కూటమి ప్రభుత్వం కార్యరూపం దాల్చుతోందని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ వారిని అభివృద్ధి దిశగా నడిపించడం తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. అంబేద్కర్ సిద్ధాంతాల బాటలో పయనిస్తూ శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని అన్ని వర్గాల



సమగ్ర అభివృద్ధితో ముందుకు తీసుకెళ్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# భారత రాజ్యాంగ శిల్పి బి.ఆర్. అంబేద్కర్

**– అంబేద్కర్ కోనసీమ జిల్లా నేదునూరు,ఏలూరు జిల్లాలో ఘనంగా జయంతి వేడుకలు**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్

అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఏలూరు జిల్లాలో మంగళవారం అంబేద్కర్ 135 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా బీజేపీ ధార్మిక సెల్ కో-కన్వీనర్ వాడపల్లి లక్ష్మణ చార్యులు,కుక్కునూరు మండల తహశీల్దార్ రమేష్ బాబు, ఎస్సై రాజారెడ్డి చేతులమీదుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి,ఘనంగా నివాళులు అర్పించారు. సామాజిక న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ అనే విలువలకు ప్రతీకగా నిలిచిన అంబేద్కర్ సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. రాజ్యాంగ





నిర్మాణంలో ఆయన చేసిన కృషి దేశ ప్రజాస్వామ్యానికి పునాది వేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు కళ్లేపల్లి సుబ్బరాజు, ఇందుగుల వెంకటరమయ్య, గోకరకొండ సత్యనారాయణతో పాటు బీజేపీ, టీడీపీ, జనసేన నాయకులు గుమ్మడి ప్రసాద్ (మాజీ సర్పంచ్), గొంతు సత్తిబాబు (మాజీ ఉపసర్పంచ్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కో కన్వీనర్ వాడపల్లి లక్షణాచార్యులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు సమాజానికి నేటికీ మార్గదర్శకంగా నిలుస్తున్నాయని నేతలు పేర్కొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం: కోలా ఆనంద్ పిలుపు

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 14,గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్



భారత రాజ్యాంగ నిర్మాత బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణంలోని రవాణా సంస్థ బస్ నిలయం సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ, అణగారిన వర్గాల హక్కులు, సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన మహానీయుడు డా. అంబేద్కర్ అని కొనియాడారు. పేదలు, బడుగు బలహీన వర్గాలు, మహిళల శ్రేయస్సు కోసం ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. అంబేద్కర్ ఆశయాలను అమలు చేయడంలో ప్రస్తుతం భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని, యువత ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు "డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలు వర్ధిల్లాలి" అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా ప్రతినిధి కొండేటి గోపాల్, మండల అధ్యక్షులు వేదం కృష్ణయ్య, ఆర్ హరీష్ రెడ్డి, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు గదిపాకుల యాతీష్, నాయకులు లింగాబత్తిన గోపాల్, చిలకా రంగయ్య, కుప్ప ప్రసాద్, జీవి అమర్నాథ్, తానికొండ్ల భరత్ నాయుడు, మంచినీళ్ళ గుంట రాజా, కామి వెంకటరాయులు, గోవర్ధన్, కుమార్, బాల తదితరులు పాల్గొన్నారు.

# నారీ శక్తి వందన్ చట్టానికి మద్దతుగా ర్యాలీ కోలా ఆనంద్ పిలుపు

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 14, గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్



మహిళలకు పార్లమెంట్ మరియు అసెంబ్లీలలో 33 శాతం రిజర్వేషన్ కల్పించే నారీ శక్తి వందన్ అధినియానికి మద్దతుగా ఈ నెల 16న నిర్వహించనున్న ర్యాలీని విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ పిలుపునిచ్చారు. దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్‌లో చర్చకు వస్తున్న నేపథ్యంలో మహిళల సాధికారతకు ఇది కీలకమైన అడుగని ఆయన పేర్కొన్నారు. ఈ బిల్లుకు ప్రజల్లో మద్దతు పెంచేందుకు శ్రీకాళహస్తిలో ర్యాలీతో పాటు సంతకాల సేకరణ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 16న ఉదయం 8 గంటలకు పట్టణంలోని బేరి వారి మండపం వద్ద ప్రారంభమయ్యే ఈ ర్యాలీ నాలుగు వీధుల గుండా కొనసాగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, మహిళలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని కోలా ఆనంద్ కోరారు.

# సేవా కార్యక్రమాలు అభినందనీయం బొజ్జల బృందమ్మ

తొట్టంబేడు, ఏప్రిల్ 14,గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్

మండలంలోని శివనాదపాలెం గ్రామంలో ఉన్న అమ్మ అనాధ వృద్ధ మహిళల ఆశ్రమం స్థాపించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన వసంతోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బొజ్జల బృందమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె ఆశ్రమ నిర్వహణను అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. తోడు లేని వృద్ధులకు ఆశ్రమం నిలువెత్తు నీడగా నిలుస్తూ ఉచిత భోజనం, సంరక్షణ అందించడం ప్రశంసనీయమని అన్నారు. ఆశ్రమంలోని వృద్ధులను స్వయంగా పలకరించి వారి యోగక్షేమాలు తెలుసుకున్న బృందమ్మ, సేవా దృక్పథంతో ముందుకు సాగుతున్న నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ ఇలాంటి సేవా కార్యక్రమాలకు తోడ్పడాలని ఆమె ఆకాంక్షించారు.




# వైసీపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్



కుక్కునూరు,జంగారెడ్డిగూడెం రాజ్యాంగ ప్రదాత బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి మచిలీపట్నం పార్లమెంటు పరిశీలకులు జెట్టి గురునాధరావు హాజరయ్యారు. అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా బూత్ కమిటీ రీజనల్ కోఆర్డినేటర్ బివిఆర్ చౌదరి బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కుక్కల ధర్మరాజు మాజీ జడ్పిటిసి సభ్యులు ముప్పిడి శ్రీనివాసరావు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, కుక్కునూరు మండల వైస్ ఎంపిపి గాడిద రామచంద్రం, రాంబాబు,మండల ఉపాధ్యక్షులు రాయి సత్యనారాయణ,సోషల్ మీడియా ప్రతినిధి మల్లెల చంటి నాయుడు, సీనియర్ నాయకులు పగిళ్ల అల్లేశ్, మాజీ సర్పంచ్ వేల్పుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

***GAYATHRI VARTHALU Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,*** SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/25/A1201 .. Cell No - 7386045673 ..... Printed At SUNDAY PRINTING PRESS, SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.